teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 397 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 10 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

కార్యకర్తల వల్లే రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు గెలిచాం

తెలంగాణ బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

మోడీ కేబినెట్ లో మరోసారి అవకాశం దక్కించుకున్న కిషన్ రెడ్డి

న్యూ ఢిల్లీ, జూన్ 09 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికల్లో కార్యకర్తలంతా ఎంతో కష్టపడి పని చేశారని, వారి శ్రమ వల్లే రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు గెలిచామని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి కొనియాడారు. మోడీ కేబినెట్ 3.0లో మరోసారి అవకాశం దక్కించుకున్న కిషన్ రెడ్డి. కేంద్రమంత్రిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసేందుకు ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో

మిగతా 2 లో

సాగులో విత్తన ఎంపికే ప్రధానం

మేలు రకంతో అధిక దిగుబడులు

నకిలీ విత్తనాలపై అప్రమత్తత అవసరం

వానాకాలం సీజన్ ప్రారంభమైంది. తొలకరి పలకరించడంతో పాటు నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సాగుకు రైతులు ఉపక్రమిస్తున్నారు. పంటల సాగులో మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవడం ఎంతో ప్రధానం. కానీ తరచూ నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతూనే ఉన్నారు. పలు ప్రైవేట్ విత్తన కంపెనీలు ఆకర్షణీయ ప్యాకింగ్‌తో, నకిలీ లేబుళ్లతో రైతులను మోసం చేస్తున్నాయి. ఇటువంటి విత్తనాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకొని నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి దిగుబడులు సాధించాలి.

తెలంగాణ బ్యూరో, జూన్ 09 (తీన్మార్ న్యూస్): విత్తన సంచులపై ఉన్న వివరాలను పూర్తిగా చదివిన తరువాతే వాటిని కొనుగోలు చేయాలి. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. సంచులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధ్రువీకరణ సంస్థ పేరు, చిరునామా ఉండాలి. అలాగే విత్తన రకం, దాని జన్యు స్వచ్ఛతకు సంబంధించిన సమాచారం, లాట్ క్రమ సంఖ్య తదితర విషయాలు సమగ్రంగా ఉండాలి. విత్తన ఉత్పత్తిదారుడి పేరు, చిరునామాతో పాటు విత్తనాలను ఎప్పటివరకు వినియోగించుకోవచ్చో తెలిపే సమాచారం ఉండాలి. ట్యాగ్ ఇచ్చిన తేదీ వివరాలు సరిగా

మిగతా 2 లో



భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధం

సీఎస్ నుండి కలెక్టర్ల వరకు బదిలలకు కసరత్తు

సర్కార్ లక్ష్యాలకు అనుగుణంగా కొత్త జట్టు కూర్పుపై దృష్టి

హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయి నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీల వరకు పెద్ద సంఖ్యలో అధికారులను బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా అధికారులతో కొత్త జట్టు కూర్పుపై దృష్టిసారించింది. మరో వారం పది రోజుల్లో బదిలీల కసరత్తు పూర్తి చేసి ఉత్తర్వులను జారీ

మిగతా 2 లో

గ్రూప్-1 పరీక్షలో గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల ప్రశ్నలు

హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ముగిసింది. ఆదివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరిగింది. సెంటర్ల వద్ద భారీ బందోబస్తు నడుమ ఎగ్జామ్ జరిగింది. ఎగ్జామ్ ముగిసిన అనంతరం గ్రూప్-1 కశ్చన్ పేపర్‌పై చర్చ జరుగుతోంది. కశ్చన్ పేపర్‌లో

మిగతా 2 లో

పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర సర్కారు గ్రీన్‌సిగ్నల్

అర్హత ఉన్న కంపెనీలకు వేగవంతం చేసిన భూముల కేటాయింపు

తెలంగాణ బ్యూరో, జూన్ 09 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర సర్కారు వేగంగా గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నది. అర్హత ఉన్న కంపెనీలకు భూముల కేటాయింపును వేగవంతం చేసింది. కంపెనీల ఏర్పాటు, పెట్టుబడులు

మిగతా 2 లో

ఆరోగ్యశ్రీలో అధనంగా 65 చికిత్సలు

రూ.497 కోట్ల 29 లక్షలను విడుదల చేస్తూ ఆదేశాలు జారీ

హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): లంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలోకి మరో 65 చికిత్సలను చేర్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. యాంజియోగ్రామ్, పార్కిన్ సన్, వెన్నెముక సంబంధించి తదితర చికిత్సలను పథకం జాబితాలో చేర్చినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇందుకు అవసరమైన రూ.497 కోట్ల 29 లక్షలను విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కాగా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్రంలోని 1,402 ఆస్పత్రుల్లో ఇప్పటివరకు 1,672 చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వైద్య నిపుణుల సూచనల మేరకు 1,375 చికిత్సలకు ప్యాకేజీల ధరను పెంచింది. ప్రభుత్వం ఈ పథకం కింద ఒక్కొక్కరికి

మిగతా 2 లో

నీట్ అవతవకల ఆరోపణలకు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం

పార్లమెంట్‌లో విద్యార్థుల గొంతుకనై ప్రశ్నిస్తాం

న్యూ ఢిల్లీ, జూన్ 09 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు ఎక్కుపెట్టారు. ఇటీవల నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)లో జరిగిన అవతవకల ఆరోపణలకు సంబంధించి ఆగ్రహం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో విద్యార్థుల గొంతుకగా ఉండి ఈ అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని చెప్పారు. ఇటీవల వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల

మిగతా 2 లో

ముగిసిన రామోజీరావు అంతక్రియలు

తండోపతండాలుగా తరలివచిన సినీ, రాజకీయ, మీడియా ప్రముఖులు

.. వివరాలు 2లో

మరో నాలుగు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరించనున్న వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): ఉపరితల ఆవర్తనం, షియర్ జోన్ ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని మరో నాలుగు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరిస్తాయని వాతావరణశాఖ తెలిపింది. నైరుతి రుతుపవనాలు

మిగతా 2 లో

కారు పార్టీపై కడియం శ్రీహరి విమర్శలు

బీఆర్ఎస్ మునుముందు ఉంటుందో.. లేదో అంటూ వాఖ్యలు

స్టేషన్ ఘనపూర్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. కారు పార్టీ మ-ునుముందు ఉంటుందో, లేదో తెలియదని విమర్శించారు. ప్రధాన మంత్రి అన్న కేసీఆర్ ఒక్క సీటు కూడా గెలవలేక పోయారని చెప్పారు.ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఏ పార్టీలోకి వెళ్తారో చెప్పలేమని తెలిపారు. పార్టీ

మిగతా 2 లో

టిబీజేపీ చీఫ్ బాధ్యతలపై చర్చ

ఈటల రాజేందర్ కు పగ్గాలు అప్పచెప్పనున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, జూన్ 09 (తీన్మార్ న్యూస్): త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ స్టేట్ చీఫ్‌గా సీనియర్, సమర్థత ఉన్న నేతలకు బాధ్యతలను అప్పజెప్పే అవకాశమున్నది. ప్రస్తుతం

మిగతా 2 లో

సాగులో విత్తన ఎంపికే ప్రధానం

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయా లేదా అనే పరిశీలించి రైతులు కొనుగోలు చేయాలి. మేలు రకం విత్తనాలను రైతులు కూడా ఉత్పత్తి చేసుకోవచ్చు. మంచి విత్తనం అంటే శుభ్రత, నాణ్యతతో పాటు బాగా మొలకెత్తే స్వభావం ఉండాలి. ప్రతీ రైతు తనకు తానే నాణ్యమైన విత్తనాలను తయారు చేసుకుంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. పరిశోధనా సంస్థల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో రూపొందించే బ్రీడర్ విత్తనం నుంచి ఫౌండేషన్ విత్తనాన్ని ఉత్పత్తి చేస్తారు. ఈ ఫౌండేషన్ విత్తనాల నుంచి సర్టిఫైడ్ విత్తనాలు ఉత్పత్తి అవుతాయి. రైతులు ఈ విత్తనాలనే వాడాల్సి ఉంటుంది. సర్టిఫైడ్ సీడ్స్ జన్యుపరంగా మంచి లక్షణాలు ఉంటాయి. మొలక శాతం ఎక్కువగా ఉంటుంది. రోగ కారకమైన శిలీంధ్రాల బెడద ఉండదు. అలాంటి విత్తనాలతో పండించిన పంటల నుంచి విత్తనోత్పత్తి చేసుకొని పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు.

టీజీ సీడ్స్ ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ

వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన మేలురకం వరి, అపరాలు, పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు టీజీ సీడ్స్ సంస్థ ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి జిల్లాలోని 104 పంపిణీ కేంద్రాల్లో విత్తనాలను రైతులకు విక్రయించనుంది. ఆయా కేంద్రాల్లో 2147.25 క్వింటాళ్ల వివిధ రకాల విత్తనాలను అందుబాటులో ఉంచింది. జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలకు 60శాతం సబ్సిడీ ఉంది.

కల్తీ కనిపెట్టకుంటే అంతే

ధర తక్కువగా ఉండే పురుగు మందులు, రసాయన ఎరువులను ఎక్కువ ధర ఉండే కంపెనీల పేరుతో వ్యాపారులు విక్రయిస్తుంటారు. చలామణిలో ఉన్న ఎరువులు, పురుగు మందులను పోలి ఉండేలా నకిలీలను విక్రయిస్తు ఉంటారు. తేమ ఉన్న గడ్డ కట్టిన వాటిలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తాయి. గుళికలన్నీ ఒకే రంగులో ఉంటాయి. అన్య పదార్థం ఎరువులో కనిపిస్తే

దాన్ని కల్తీగా గుర్తించాలి. యూరియా, కాలుష్యం, అమ్మోనియం, నైట్రైట్, ఇతర సంకీర్ణ ఎరువులు సాధారణంగా గుళికల రూపంలో ఉంటాయి. 15-15, 20-20-20 రేణువుల రూపంలో, మ్యూరేట్ ఆఫ్ పొటాషియం, సల్ఫేడ్, ఎరువులు పొడి రూపంలో ఉంటాయి. అలా లేకపోతే వాటిని కల్తీగా గుర్తించాలి. యూరియా, అమ్మోనియం, సల్ఫేడ్, జింకు సల్ఫేడ్ స్వచ్ఛమేనవేనా? లేదా? తెలుసుకోవాలంటే ఎరువును ఒక చెంచా తీసుకుని 5మిల్లీలీటర్ల శుద్ధమైన నీటి (డిస్టిల్డ్ వాటర్)లో కలిపితే స్వచ్ఛందంగా ఉండాలి. యూరెట్ ఆఫ్ పొటాష్, అమ్మోనియం క్లోరైడ్ అయితే టీస్పూన్ ఎరువును 10మిల్లీలీటర్ల నీటిలో వేసి బాగా కలిపితే ఆ నీరు స్వచ్ఛందంగా ఉండాలి.

అప్రమత్తత అవసరం

ధికారులు సూచించిన పురుగుల మందులనే వాడాలి. లేబుల్ లేని మందు సీసాలు, డబ్బాలు, ప్యాకెట్లను కొనుగోలు చేయరాదు. మందు పేరు, రూపం, శాతం, పరిమాణం జాగ్రత్తలు, విరుగుడు, తయారు చేసిన సంస్థ, గడువు తేదీ, రిజిస్ట్రేషన్ వివరాలను కొనుగోలు చేసే ముందు పరిశీలించాలి. కొనుగోలు చేసిన డీలర్ నుంచి సంతకం తీసుకోవాలి. మందు సీసాలు, డబ్బాలపై సీల్ సక్రమంగా లేకుంటే కొనుగోలు చేయకూడదు. లైసెన్సు లేని డీలర్లు సస్యరక్షణ మందులను విక్రయిస్తే వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలి. కొనుగోలు చేసిన ఎరువులకు తగిన బిల్లు తీసుకోవాలి. దానిని జాగ్రత్తగా భద్రపరచాలి. డీలర్ పుస్తకంలో విధిగా రైతులు సంతకం చేయాలి. మిషన్ కుట్టు ఉన్న సంచులనే కొనుగోలు చేయాలి. చేతి కుట్టు ఉంటే దానిపై సీసం సీల్ ఉందో లేదో గమనించాలి. బస్తాపై ఉత్పత్తిదారు వివరాలు ఉన్నది లేనిది గమనించాలి. కొత్త రకం విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఆ విత్తనాలను ఇంతకుముందు తోటి రైతులు ఎవరైనా కొనుగోలు చేసి ఉపయోగించారా, చీడపీడల్ని తట్టుకునే సామర్థ్యం ఎంతవరకు ఉందనే విషయాలు తెలుసుకోవడం మంచిది. గతంలో దిగుబడులు ఎలా వచ్చాయని కూడా తెలుసుకోవాలి.

టికాంగ్రెస్ కి కొత్త పీసీసీ చీఫ్

ప్రక్రియను పూర్తిచేసేందుకు అధిష్టానం దృష్టి కేంద్రీకరణ

తెలంగాణ బ్యూరో, జూన్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి కొత్త పీసీసీ చీఫ్ రాబోతున్నారు. ఒకటి రెండు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తిచేసేందుకు కేంద్ర పార్టీ అధిష్టానం దృష్టి కేంద్రీకరించింది. ఈనెల 27వ తేదీతో రేవంత్ రెడ్డి పీసీసీ మూడేళ్ల పదవీకాలం ముగియనుంది. దీంతో పీసీసీ చీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ల నియామకంను ఏఐసీసీ చేపట్టనుంది. ఈ మేరకు సాయంత్రం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించే అవకాశం ఉంది. తెలంగాణలో పార్టీ అధికారంలో ఉండడంతో పీసీసీ పోస్టుకు భారీ డిమాండ్ ఉంది. పీసీసీ చీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ల విషయంలో సామాజిక సమీకరణాల కూర్పును ఏఐసీసీ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి పీసీసీ రేసులో బీసీ సామాజిక వర్గం నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మధుయాష్కీ, ఎంపీ సురేష్ షెట్కార్ లు పోటీ పడుతున్నట్లు సమాచారం. అదేవిధంగా రెడ్డి సామాజిక వర్గం నుంచి జానారెడ్డి, జగ్గారెడ్డి, రాజగోపాల్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పీసీసీ చీఫ్ పదవిని ఆశిస్తున్నట్లు

తెలుస్తోంది. ఎస్సీ సామాజిక వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ సామాజిక వర్గం నుంచి సీతక్క, బలరాం నాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు పార్టీ జాతీయ స్థాయి పోస్టులుసైతం తెలంగాణ నేతలకు దక్కే అవకాశం ఉంది. సిడబ్ల్యూసీ, జనరల్ సెక్రటరీ, సెక్రటరీ పోస్టులకోసం నేతలు పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం లేదా రేపటిలోగా ఈ అంశంపై కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే మా లక్ష్యం

పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటున్న అనర్హులు పెన్షన్ ఆపేస్తాం

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం

ఖమ్మం, జూన్ 09 (తీన్మార్ న్యూస్): గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే వాటన్నింటినీ ఆపేస్తామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన తిరుమలాయపాలెంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కాని భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రజల కష్టపలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం, ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదేనని మంత్రి పొంగులేటి అన్నారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇళ్ళపై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్చిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

నాగార్జునసాగర్ ను ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా మారుస్తాం

పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ బ్యూరో, జూన్ 09 (తీన్మార్ న్యూస్): నాగార్జునసాగర్ బుద్ధవనంను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు మంత్రి జూపల్లి. పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కలిసి నాగార్జున సాగర్‌లోని హిల్ కాలనీలో ఉన్న బుద్ధవనంలోని బుద్ధిని పాదాలు, జ్ఞాన మందిరంను మంత్రి జూపల్లి సందర్శించారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా బుద్ధవనంను సందర్శించామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.

బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో తెలంగాణలోని బుద్ధవనంను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని కొనియాడారు. యావత్ భారతదేశంతోపాటు ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నాగార్జున సాగర్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల

ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి జూపల్లి తెలిపారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని ప్రజలు తప్పక సందర్శించాలని విజ్ఞప్తి చేశారు.

భారీగా ఐపిఎస్, ఐపీఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు తెలి పాయి. గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఎలాంటి వివాదాలు, ఆరోపణల్లో చిక్కుకోని అధికారులకు బదిలీల్లో ప్రాధాన్యత లభించే అవకాశాలున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతోపాటు ప్రభుత్వం ముందు ఉన్న ఇతర సవాళ్లను దృష్టిలో పెట్టుకొని చురుకుగా పనిచేసే అధికారులను కీలక పోస్టుల్లో నియమించే అవకాశాలున్నాయి. సీఎస్ శాంతికుమారి స్థానంలో కొత్త సీఎస్ పోస్టు రేసులో ఐఏఎస్ అధికారులు శశాంక్ గోయల్, కె. రామకృష్ణారావు, అరవింద్‌కుమార్, జయేశ్ రంజన్, సంజయ్‌జాజు, వికాస్‌రాజ్ ఉన్నారు. శశాంక్ గోయల్‌కు రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగా రామకృష్ణారావు, అరవింద్‌కుమార్‌కు ఏడాది,జ యేశ్ రంజన్, వికాస్‌రాజ్‌కు మూడేళ్లు, సంజయ్ జాజుకు ఇంకా 4 ఏళ్ల సర్వీసు మిగిలి ఉంది. వారిలో గోయల్, కె.రామకృష్ణారావు, జయేశ్ రంజన్, సంజయ్ జాజు, వికాస్‌రాజ్ పేర్లను ప్రభుత్వం సీఎస్ పదవికి పరిశీలించే అవకాశాలున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీసు శాఖ ఇన్‌చార్జి డీజీపీగా రవిగుప్తాను కేంద్ర ఎన్నికల సంఘం నియ మించిన విషయం తెలిసిందే. ఆయన్ను బదిలీ చేయకుండా కొనసాగించే అవకాశం ఉంది. డీజీపీని మార్చాలని ప్రభుత్వం భావిస్తే రేసులో కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, శివధర్‌రెడ్డి రేసులో ఉన్నారు. విద్య, వైద్యం, పురపాలన, రెవెన్యూ, ఆర్థిక, పంచాయతీరాజ్, సంక్షేమం, పరిశ్రమలు, ఐటీ, వ్యవసాయం వంటి కీలక శాఖలకు కొత్త కార్యదర్శులను నియమించే అవకాశాలున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇన్‌చార్జీల పాలనలో ఉన్న చాలా శాఖలకు పూర్తిస్థాయి అధికారులను ప్రభుత్వం నియమించనుంది. రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో ఇన్‌చార్జి సీఎండీ ఎస్వీఎం రిజ్వీ బదిలీ కానున్నట్లు గత వారం రోజులుగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముక్కుసూటిగా, నిక్కచ్చిగా వ్యవహరించే అధికారిగా పేరుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయనకు రాష్ట్ర విద్యుత్ సంస్థలను గాడినపెట్టే బాధ్యత అప్పగించింది. కాగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీల బదిలీలపై ఇప్పటి వర కు ఎన్నికల సంఘం ఆంక్షలు కొనసాగాయి. ఎన్నికలు ముగియడంతో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను బదిలీ చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు ధ్రువీకరించాయి. కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ స్థా యి అధికారులను వారం రోజుల్లో బదిలీ చేసే అవకాశముంది. కొందరు అధికారులు ముఖ్యమైన జిల్లాల్లో పోస్టింగ్‌ల కోసం పైరవీలు చేసుకుంటున్నట్లు చర్చ జరుగుతోంది.

గ్రూప్-1 పరీక్షలో గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల ప్రశ్నలు

మొదటి పేజీ తరువాయి

గ్రూప్-1 పరీక్షలో గృహ జ్యోతి, 500 సిలిండర్ మహాలక్ష్మి పథకానికి సంబంధించిన ప్రశ్నలు ఇచ్చారు. మహాలక్ష్మీ పథకం క్రింద గృహ అవసరాల నిమిత్తం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను సబ్సిడీ ధరలకు సరఫరా చేయడం క్రింది వాటిలో దేనికి సంబంధించినది అంటూ నాలుగు ఆప్షన్లతో ఒక ప్రశ్న ఇచ్చారు. అలాగే తెలంగాణ ప్రభుత్వ గృహ జ్యోతి పథకానికి సంబంధించిన వాటిని గుర్తించండి అని నాలుగు ఆప్షన్లతో ఒక ప్రశ్న ఇచ్చారు. ఈ రెండు ప్రశ్నలు గ్రూప్-1లో రావడం హాట్ టాపిక్‌గా మారింది.

నీట్ అవతవకల ఆరోపణలకు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం

మొదటి పేజీ తరువాయి

కోసం నిర్వహించిన నీట్ - యూజీ పరీక్ష 2024లో 67 మందికి ప్రథమ ర్యాంకు రావడంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై స్పందించిన రాహుల్ గాంధీ.. పేపర్ లీకేజీ సమస్యల నుంచి విద్యార్థులను విముక్తి చేస్తామన్నారు. ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ బలమైన ప్రణాళిక రూపొందించిందని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. నరేంద్ర మోడీ ఇంకా ప్రమాణ స్వీకారం చేయలేదు. కానీ నీట్ పరీక్షలో జరిగిన స్కామ్ కారణంగా 24 లక్షలకు పైగా విద్యార్థులు, వారి కుటుంబాలు నాశనమయ్యాయి. ఒకే పరీక్షా కేంద్రంలోని ఆరుగురు విద్యార్థులు టాప్ స్కోర్‌తో అగ్రస్థానంలో ఉన్నారు. అంతేకాకుండా చాలామంది విద్యార్థులు సాంకేతికంగా సాధ్యం కాని మార్కులను పొందారు. అయినప్పటికీ పేపర్ లీకేజీ లేదని ప్రభుత్వం బుకాయిస్తోందని రాహుల్ గాంధీ విమర్శించారు. విద్యా మాఫియా, ప్రభుత్వ యంత్రాంగంతో కుమ్మక్కైన ఈ పేపర్ లీక్ మాఫియాను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పటిష్టమైన ప్రణాళికను కలిగి ఉంది. మా మేనిఫెస్టో కూడా చట్టం చేయడం ద్వారా పేపర్ లీకుల నుంచి విద్యార్థులను విముక్తం చేస్తామని హామీ ఇచ్చిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. లోక్‌సభలో దేశంలోని విద్యార్థులందరి తరపున వారి గొంతుకను వినిపిస్తానని, వారి భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను గట్టిగా ప్రశ్నిస్తానని హామీ ఇస్తున్నట్టు వెల్లడించారు.

టిబీజేపీ చీఫ్ బాధ్యతలపై చర్చ

మొదటి పేజీ తరువాయి

పార్టీ స్టేట్ చీఫ్‌గా కిషన్‌రెడ్డి ఉన్నందున ఆయనను కేబినెట్‌లోకి తీసుకోవడంతో పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుని ఇతరులకు అవకాశం ఇవ్వొచ్చన్న మాటలూ పార్టీ హెడ్ క్వార్టర్స్ నుంచి వినిపిస్తున్నాయి. దీంతో ఈటల రాజేందర్‌ను స్టేట్ పార్టీ చీఫ్‌గా ప్రకటించే అవకాశమున్నదని సమాచారం. మిగిలిన ఎంపీల్లో డీకే అరుణ (గతంలో రాష్ట్ర మంత్రి), ధర్మపురి అరవింద్ (సెకండ్ టైమ్ ఎంపీ), గోడం నగేశ్ (రాష్ట్ర మాజీ మంత్రి), కొండా విశ్వేశ్వర్‌రెడ్డి (సెకండ్ టైమ్ ఎంపీ) తదితరులకు ఎలాంటి బాధ్యతలు, పదవులు దక్కుతాయన్నది ఆసక్తికరంగ మారింది. ఇప్పుడు కేంద్ర మంత్రులుగా అవకాశాన్ని దక్కించుకుంటున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర పార్టీ చీఫ్ బాధ్యతలు నిర్వర్తించినవారే కావడం గమనార్హం.

పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర సర్కారు గ్రీన్‌సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

పెట్టేందుకు 140 కంపెనీలు అప్లికేషన్లు పెట్టుకోగా ఇందులో 113 పరిశ్రమలు అర్హత సాధించాయని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన కార్పొరేషన్ (టీజీఐఐసీ) ఒక ప్రకటనలో పేర్కొంది. గత 3 నెలలుగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున భూకేటాయింపులు చేయలేదని తెలిపింది. కోడ్ ముగిసిన తర్వాత 113 కంపెనీలకు భూ కేటాయింపులు చేసినట్టు పేర్కొంది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ. 2200 కోట్ల పెట్టుబడులు రావడంతోపాటు దాదాపు 7వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు అందుతాయని అధికారులు పేర్కొన్నారు. భూమి కేటాయించిన కంపెనీల్లో ఫ్రాన్స్ కు చెందిన మానే, హాంకాంగ్‌కు చెందిన ఏపీసీ, మలబార్ గోల్డ్ వంటి మార్క్ ఇన్వెస్టర్లు ఉన్నట్టు తెలిపారు. ఈ భూ కేటాయింపుల్లో అగ్రభాగం (70 శాతం) మధ్య, చిన్న తరహా పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలిపారు. టీజీఐఐసీ ప్రపంచస్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. అలాగే, స్థానిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూతను ఇవ్వడానికి , దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి మరిన్ని మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల క్లస్టర్‌లను ఏర్పాటు చేయబోతున్నదని చెప్పారు. 2023 డిసెంబర్లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దాదాపు రూ. 50వేల కోట్ల కొత్త పెట్టుబడి ప్రపోజల్స్ అందాయని అధికారులు వెల్లడించారు. ఆయా సంస్థలకు భూమిని కేటాయించడానికి టీజీఐఐసీ ఈ కంపెనీలతో చర్చలు జరుపుతున్నదని తెలిపారు.

ఆరోగ్య శ్రీలో అధనంగా 65 చికిత్సల చేర్పు

మొదటి పేజీ తరువాయి

గరిష్టంగా రూ.10 లక్షల విలువ గల వైద్యాన్ని అందిస్తోంది. సుమారు 2.84కోట్ల మంది లబ్ధి పొందినట్లు ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలుపై జూన్ 7న సచివాలయంలో జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆరోగ్యశ్రీ ప్యాకేజీల ధరలు పెంచడంతో పాటు కొత్త చికిత్సలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న 1,375 చికిత్సలకు ధరలు పెంచడంతో పాటు 65 కొత్త చికిత్స విధానాలను చేర్చాలని భావించారు. ఇక, రాజీవ్ ఆరోగ్యశ్రీ లేని వారికి ఆయుష్మాన్ భారత్ లోని 98 చికిత్స విధానాలకు సుమారు రూ.189.93 కోట్లతో పాటు కొత్తగా చేర్చిన 65 చికిత్సలకు దాదాపు రూ.158.20 కోట్ల ఖర్చవుతుందని అంచనా వేశారు.

కారు పార్టీపై కడియం శ్రీహరి విమర్శలు

మొదటి పేజీ తరువాయి

మారినందున ప్రజల తీర్పు ఎలా ఉంటుందో అని ఆందోళన చెందానని అనేక మంది వారి స్థాయిని మరిచి తనపై ఆరోపణలు చేశారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ ప్రజలు తన పార్టీ మార్పును కూడా స్వాగతించారని చెప్పారు. 56 వేల మెజారిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఇచ్చారని తెలిపారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరిగిందన్నారు. బీజేపీ అనుకున్న విధంగా ఫలితాలు ఏమి రాలేదని ఆ పార్టీ నాయకులు ఎగిరెగిరి పడడం, స్థాయికి మించి విమర్శలు చేయటం మానుకోవాలని హెచ్చరించారు. బీజేపీ ఓటింగ్ శాతం కూడా తగ్గిందని చెప్పారు. ఇండియా కూటమి ఓటింగ్ 7 శాతం పెరిగిందని అన్నారు. రామ మందిరం కట్టిన ఫైజాబాద్ లో బీజేపీ అభ్యర్థి గెలవడం రాముడికి కూడా ఇష్టం లేదని విమర్శించారు. ఒక్క చంద్రబాబు, ఒక్క నీతిష్ కుమార్ మారితే ప్రభుత్వమే గందరగోళంగా మారుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉందని కడియం శ్రీహరి అన్నారు.

కార్యకర్తల వల్లే రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు గెలిచాం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఓటు శాతం పెంచుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల తరుపున మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా సామాన్య కార్యకర్తను గల్లీ నుండి ఢిల్లీ వరకు తీసుకురాలేదని.. నరేంద్ర మోడీ వల్లే ఇది సాధ్యమైందని ప్రశంసించారు. కేంద్రమంత్రులుగా అంకితభావంతో పని చేస్తామని తెలిపారు.

మరో నాలుగు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరించునున్న వర్షాలు

మొదటి పేజీ తరువాయి

చురుగ్గా కదలడం, ఉపరితల ఆవర్తనం, షియర్ జోన్ ప్రభావంతో రెండ్రోజుల పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. తెలంగాణలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. అనేక చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలో వేగంగా విస్తరిస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి నైరుతి రుతుపవనాలు ఇప్పటికే విస్తరించాయి. ఈ ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో పాటు ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని అధికారులు తెలిపారు. ఇప్పటికే అనేకజిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని, ఈ రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

ముగిసిన రామోజీరావు అంతక్రియలు

హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు అంత్యక్రియాలు ఫిలిం సిటీలోని స్మృతివనంలో ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వం అధికారిక లాంఛనలతో నిర్వహించిన అంత్యక్రియలకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని సినీ, రాజకీయ ప్రముఖులు, రామోజీ అభిమానులు, ఉద్యోగులు, ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ మేరకు రామోజీరావు పెద్ద కొడుకు కిరణ్ దహన సంస్కారాలను నిర్వహించారు. ఈ క్రమంలోనే అంత్యక్రియలకు టీడీపీ అధినేత, కాబోయే సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన అనంతరం ఆయన ట్విట్టర్‌లో 'తెలుగు వెలుగు, అక్షర యోధుడి అంతిమ సంస్కార కార్యక్రమంలో పాల్గొన్నాను. తెలుగువారి ఆత్మబంధువు రామోజీ గారికి కడసారి వీడ్కోలు పలికాను. హృదయం బాధతో నిండిపోయింది. ఈనాడు ఆయన మన మధ్య లేకపోయినా.. ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తి మార్గదర్శిగా మనల్ని ముందుకు నడిపిస్తుంది. ఉషాకిరణాల్లాంటి ఆయన కీర్తి అనునిత్యం అజరామరమై వెలుగుతుంది అంటూ భావోద్వేగంతో ట్వీట్ చేశారు.